# ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

• మేయర్ గుండా ప్రకాశ్‌రావు




శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న మేయర్

**వరంగల్ అర్బన్:** శిక్షణ పొందిన మేస్త్రీమణులకు టాయిలెట్ల నిర్మాణాలకు సంబంధించిన బల్దియా తరుపున ఉపాధి అవకాశాలు అందేలా కృషి చేస్తానని మేయర్ గుండా ప్రకాశ్ అన్నారు. గత మూడు రోజులుగా బల్దియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ట్రేనింగ్ ఆఫ్ ఫీమేల్ మసన్స్ ఇన్ టాయిలెట్ టెక్నిక్స్' లో మహిళలకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని మహిళలకు మొదటిసారిగా ఇలాంటి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం గర్వకారణమని అన్నారు. తొలిదశ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉపాధి కల్పించే విధంగా చూసి వారికి ఆర్థిక పరిపుష్టి చేకూరే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో బల్దియా పర్యవేక్షకురాలు ప్రసన్నరాణి, ప్రోగ్రాం అసోసియేట్ యూఎంసీ(ఢిల్లీ) దీప్తి, నేషనల్ టెక్నికల్ ఆఫీసర్ సుభాష్, జాతీయ పట్టణ ఉపాధి పతకం రాష్ట్ర కోఆర్డినేటర్ రవికిరణ్, వరంగల్ కోఆర్డినేటర్ వెంకటరమణ, మణిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి వరంగల్ సిటీ
Fri, 30 August 2019
https://epaper.sakshi.com/c/43035369